ప్రజాశక్తి

గురువారం 7 సెప్టెంబర్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

సర్వే మందగమనం

గ్రామ కంఠాల నిర్ధారణకు సర్వేయర్ల కొరత

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

భూముల రీసర్వేలో అధికారులు, సిబ్బంది (ఫైల్)

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయతర ప్రాంతాలు, గ్రామ కంఠాల నిర్ధారణకు చేపట్టిన భూముల రీసర్వే మందగమనంగా సాగుతోంది. 2020 ఏప్రిల్ 24న ఈ సర్వే ప్రారంభం కాగా స్వామిత్వ కార్యక్రమం కింద వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్షా పథకం ద్వారా ప్రాంతాల్లో నివాసాల సమగ్ర రీ సర్వేను చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని కుటుంబాలను డ్రోన్ టెక్నాలజీతో సర్వే చేపట్టాలని నిర్ణయించారు. ప్రజల ఆస్తులు ఆక్రమణదారులు, నివాసిత యజమానులకు యాజమాన్య ధ్రువీకరణాల పత్రాల జారీకి సమగ్ర ఆస్తి ధ్రువీకరణ పత్రాలను అందించే ఉద్దేశంతో ఈ సర్వేను చేపట్టారు. ఈ ధ్రువీకరణ పత్రాల ద్వారా బ్యాంకుల నుంచి రుణాలు ఇతర ఆర్థిక ప్రయోజనాలు కూడా పొందేందుకు అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నివాసిత కుటుంబాలు తమ ఆస్తిని ఆర్థిక ఆస్తిగా ఉపయోగించుకునేలా యాజమాన్య రికార్డును సిద్ధం చేయటానికి ఈ సర్వే చేపట్టినట్టు తెలిపారు.

గుంటూరు జిల్లాలో ఇప్పటివరకు 2002 గ్రామపంచాయతీల్లో డ్రోన్ ఫ్లయ్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. 65 గ్రామాల్లో మ్యాప్స్ సిద్ధమైనట్లు జిల్లా పంచాయతీ అధికారి కేశవ రెడ్డి తెలిపారు. దశల వారిగా అన్ని గ్రామాల్లో సర్వే పూర్తి చేస్తామన్నారు. అయితే ఇప్పటి వరకూ నాలుగు గ్రామాల్లో ఆర్ఒఆర్ ప్రాసెస్ ప్రకారం అన్ని ఛాయాచిత్రాలు, సర్వే పూర్తి చేశారు. ఈ గ్రామాల్లో 1858 మందికి రికార్డు లు సిద్ధం చేశారు. ప్రత్తిపాడు మండలం కొండ జాగర్లమూడి, దుగ్గిరాల మండలం దేవరపల్లి అగ్రహారం, చింతలపూడి, శృంగారపురం గ్రామాల్లో మాత్రమే గ్రామ కంఠాల నిర్ధారణ జరిగింది.

మూడేళ్ల క్రితం చేపట్టిన సర్వే అత్యంత మందగానంగా కొనసాగుతోదని చెప్పటానికి 202 గ్రామాలకు గాను కేవలం నాలుగు గ్రామాల్లోనే పూర్తి కావడం ఒక ఉదాహరణ. మరో ఆరు గ్రామాల్లో పూర్తి వివరాల నమోదు పూర్తయ్యింది. గ్రామ సచివాలయాల పరిధిలోనే సర్వేయర్లు పనిచేస్తున్నా వారు పూర్తి స్థాయిలో గ్రామ కంఠాల సర్వే పనుల్లో నిమగ్నం కాకపోవడమూ ఒక కారణంగా చెబుతున్నారు. అయితే సర్వేయర్ లను వ్యవసాయ భూముల హక్కుదారుల నిర్ధారణకు వినియోగించడం వల్ల వారు గ్రామాల్లో నివాసాల నిర్ధారణకు ముందుకు రావడం లేదని అధికారులు చెబుతున్నారు. రెవెన్యూ అధికారులు, పంచాయతీ అధికారుల మధ్య సమన్వయం కూడా లేకపోవడం వల్ల మరికొన్ని ప్రాంతాల్లో సర్వే మందగమనంగా సాగుతున్నట్లు తెలిసింది.

ఉపాధ్యాయులపై మంత్రి అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధ్యాయుల్ని అవమానిస్తూ రాష్ట్ర పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ మంత్రి చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన జారీ చేశారు. గురువుకి, గూగుల్‌కి పోలిక పెట్టటమే కాకుండా గురువు కన్నా గూగుల్ ఉన్నతమైనదని వ్యాఖ్యానించటం మంత్రి అజ్ఞానానికి నిదర్శమని విమర్శించారు. ఇటీవల కాలంలో మంత్రులు, రాష్ట్ర ఉన్నతాధికారులు ఉపాధ్యాయులపై అనుచిత వ్యాఖ్యలు చేయటం పెరిగిందని, ఈ విధానం ప్రభుత్వానికీ మంచిది కాదని హెచ్చరించారు. ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం లేదని అనేక సందర్భాల్లో రుజువైందని, కానీ మంత్రి ఈ విధంగా మాట్లాడటం ఉపాధ్యాయులను ఉద్దేశపూర్వకంగా కించపరటమేనని పేర్కొన్నారు. భావ కాలుష్యం పెరిగిపోయి, నైతిక విలువలు పతనమైపోతున్న ఈ తరుణంలో గూగుల్, బైజూస్‌లను పూజించటం భవిష్యత్ సమాజానికి ప్రమాదకరమని హెచ్చరించారు. సాంకేతికత అవసరం ఉన్నా ప్రేమ, అనుబంధం, మానవ సంబంధం బోధనలో చాలా కీలకమనే విషయాన్ని మంత్రి గుర్తించి, తక్షణమే తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని, ఉపాధ్యాయులకు క్షమాణ చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈనెల 30 నుండి జగనన్న సురక్ష

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ శివశంకర్, జెసి శ్యామ్‌ప్రసాద్ తదితరులు

'జగనన్న ఆరోగ్య సురక్ష' పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 30 నుండి ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో సిఎం కార్యాలయ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ పూనం మాలకొండయ్య, వైదారోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ కృష్ణబాబు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే ప్రభుత్వ ఆకాంక్ష మేరకు ప్రతి గ్రామ సచివాలయం వారీగా 'జగనన్న ఆరోగ్య సురక్ష' పథకాన్ని అమలుకు చేయాలని, ఇందుకు అవసరమైన మపనులు, శిక్షణ, ఇతర ఏర్పాట్లపై వివరించారు.

వాలంటీర్లు, ఎఎన్ఎంలు ఈనెల 15 నుండి ఇంటింటికి తిరిగి ఇంట్లో ఉన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణులు, బాలింతలు మొదలగు వారి అనారోగ్య సమస్యలను గుర్తించి వారికి కావాల్సిన వైద్య

▶ 2లో

యూసిసికి వ్యతిరేకంగా 19న చలో కలెక్టరేట్

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

విలేకర్లతో మాట్లాడుతున్న ముస్లిమ్, క్రైస్తవ సంఘాల నాయకులు

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో యూసిసి బిల్లు ప్రవేశపెడితే దేశ వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని బుదవారం గుంటూరులో జరిగిన క్రిస్టియన్, ముస్లిమ్ సంఘాల నాయకులు హెచ్చరించారు. స్థానిక నాజ్ సెంటర్లోని ఓ హోటల్లో బుధవారం జరిగిన సమావేశంలో యూసిసి బిల్లు ప్రతిపాదనలపై పలువురు వక్తలు మండిపడ్డారు. యూసిసి, మణిపూర్ క్రైస్తవులపై దమనకాండ, మోడీ నిరంకుశ వైఖరికి నిరసనగా ఈనెల 19న చలో గుంటూరు కలెక్టరేట్ నిర్వహిస్తున్నట్టు యూసిసి వ్యతిరేక పోరాట కమిటీ, సెక్యులర్ భారత రాజ్యాంగ రక్షణ కమిటీ అధ్యక్షులు గోళ్ల రాజసుందర్‌బాబు ప్రకటించారు. ఫాస్టర్ నెహేమ్యా గత నెల 8 వ తేదీన పేరేచర్ల నుండి సంగడిగుంటకు వస్తుండగా కొందరు యువకులు కారు అడ్డగించి ఆయనపై దాడి చేసారని, పోలీసులకు ఫిర్యాదు చేసినా ఇంకా పట్టించుకోలేదని అన్నారు. మిమ్మల్ని మరో మణిపూర్లో మాదిరిగా చేస్తామంటూ కొందరు యువకులు హెచ్చరించారని, ఈ విషయంలో జిల్లా, రాష్ట్ర ఉన్నతాధికారులకు ప్రభుత్వ ప్రజలకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అన్నారు. నిందితులపై కేసు పెడితే పోలీసులు మా పైనే తిరిగి కేసులు నమోదు చేయించారని నెహేమ్యా అన్నారు. నాపై దాడికి పాల్పడిన వారికి శిక్ష పడేవరకూ క్రైస్తవ, ముస్లిమ్ సోదరులతో ఆందోళన చేపడతామన్నారు. క్రిస్టియన్

▶ 2లో

గోరంట్ల, చల్లావారిపాలెం కలెక్టర్ పర్యటన

- తొలగించిన, దంద్వ.. ఓట్లపై పరిశీలన
- సంక్షేమ పథకాల అమలుపై స్థానికుల నుండి వివరాల సేకరణ

ప్రజాశక్తి-గుంటూరు

ఓటర్లతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

స్పెషల్ సమ్మరీ రివిజన్-2024లో భాగంగా ప్రత్తిపాడు నియోజకవర్గం, గుంటూరు మండలం పరిధిలోని చల్లావారిపాలెం, గోరంట్లలో తొలగించిన ఓటర్లు, ద్వంద ఓటర్లు, డెత్ కేసులు, కొత్త ఓటర్ల నమోదు వివరాలను జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి బుధవారం ఇంటింటికి వెళ్లి ర్యాండమ్‌గా పరిశీలించారు. 2020 జనవరి 6వ తేది నుండి 2023 జూలై 20వ తేది వరకు ఉన్న కాలానికి సంబంధించి తొలగించిన ఓటర్లు, డెత్ కేసులు , షిఫ్టెడ్ ఓటర్ల ద్వంద ఓటర్ల వివరాల వాస్తవాలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు చల్లావారిపాలెం పోలింగ్ స్టేషన్ నెం.73, గోరంట్లలోని పోలింగ్ స్టేషన్ నెం.38లోని ఓటర్లతో మాట్లాడి, రికార్డులలో నమోదు చేసిన వివరాలతో కలెక్టర్

▶ 2లో

వైసిపి సెక్షన్లను అమలు చేస్తున్న పోలీసులు : టిడిపి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పోలీసులు రాష్ట్రంలో ఐపిసి సెక్షన్లు కాకుండా వైసిపి సెక్షన్లు అమలు చేస్తున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు విమర్శించారు. గోదావరి జిల్లాలో భీమవరం, ఉండి ప్రాంతంలో సాగుతున్న నారా లోకేష్ యువగళం పాదయాత్రపై వైసిపి మూక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు స్థానిక టిడిపి కార్యాలయం వద్ద ఆ పార్టీ శ్రేణులు బుధవారం నిరసన తెలిపాయి. అరవిందబాబు మాట్లాడుతూ యువగళం పాదయాత్రకు ప్రజల్లో పెరుగుతున్న మద్దతు చూసి ప్రశాంత కిషోర్ డైరెక్షన్లో వైసిపి గుండాలు దాడులకు తెగబడుతున్నారని మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యం పైనే దాడి అని అన్నారు. వైసిపి నాలుగేళ్ల పాలనలో జరిగిన బెదిరింపులు, భౌతిక దాడులు, దౌర్జన్యాలు, దుర్మార్గాలు అవినీతి అక్రమాలను పాదయాత్రలో లోకేష్ ప్రజలకు వివరిస్తున్నారనే కక్షతోనే దాడి జరిగిందన్నారు. దాడి చేసిన వైసిపి కిరాయి గూండాలను పోలీసులు వదిలేసి దాడిలో గాయపడిన యువగళం వాలంటీర్లపై నాన్ బేలబుల్ కేసులు పెట్టడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. పోలీసులు పద్ధతి మార్చుకొని ప్రజాస్వామ్య బద్ధంగా పని చేయకపోతే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు నాగూర్, జాహ్నవి, మాబు, కడియం కోటిసుబ్బారావు, ప్రభుదాసు, సాంబయ్య, సుభాని పాల్గొన్నారు.



పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న అసోసియేషన్ నాయకులు

ఘనంగా నందమూరి మోక్షజ్ఞ పుట్టినరోజు

ప్రజాశక్తి - మాచర్ల

నందమూరి బాలకృష్ణ కుమారుడు మోక్షజ్ఞ పుట్టినరోజు వేడుకలను బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు గాజుల చెన్నయ్య ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాజులు చెన్నయ్య మాట్లాడుతూ సినీ రంగంలో నందమూరి బాలకృష్ణ నటన తెలుగు ప్రజల గుండెల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న విధంగా, త్వరలో సినీ రంగంలో అడుగుపెడుతున్న మోక్షజ్ఞ తాత, తండ్రికి తగ్గ తనయుడుగా ఎన్నో సంచలన విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో షేక్ ఫరీద్, పలసా వెంకన్న బాబు, షేక్ నాసర్‌వలి, మేళ్లవాగు గురులింగం, శ్రీనివాస్, ఉప్పుతోళ్ల అంజి, ఉప్పుతోళ్ల దుర్గారావు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రిన్సిపాల్‌గా మోహన్

ప్రజాశక్తి - విజయపురిసౌత్

పల్నాడు జిల్లా ఉత్తమ ప్రిన్సిపాల్‌గా అవార్డును ఎస్.మోహన్ అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల పల్నాడు జిల్లా కన్వీనర్‌గా వ్యవహరిస్తున్న ఆయనకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అవార్డును పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ మంగళవారం ప్రదానం చేశారు.

అగ్రిగోల్డ్ బాధితుల కోసం చలో విజయవాడ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రాష్ట్రంలో ఉన్న 32 లక్షల అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 15న నిర్వహించే చలో విజయవాడ శంఖారావం దీక్షలో బాధితులు పాల్గొనాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పల్నాడు జిల్లా కార్యదర్శి వడ్డె మధు పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక సిపిఐ కార్యాలయంలో కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ బాధితులు పోగొట్టుకున్న ప్రతిపైసానూ సాధించడమే అసోసియేషన్ లక్ష్యమన్నారు. చలో విజయవాడ అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావ దీక్ష ఉదయం 10 గంటలకు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుండి ప్రదర్శన, అనంతరం జింఖాన గ్రౌండ్‌లో అగ్రిగోల్డ్ బాధితుల శంకరావ దీక్ష జరుగుతుందన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో రూ.1183 కోట్లు విడుదల చేసి రూ.10 వేలు, రూ.20 వేలు పొదుపు చేసుకున్న 14 లక్షల మందికి న్యాయం చేస్తామని బాధితుల ఆమరణ నిరాహారదీక్ష వేదికపై నుండి ప్రతిపక్ష నేత హోదాలో జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని పూర్తి స్థాయిలో నెరవేర్చలేదన్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ పోరాటాల ద్వారా 10.40 లక్షల మందికి రూ.906 కోట్లను సాధించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, నాయకులు ఉప్పలపాటి రంగయ్య, షేక్ శీను, సైదా, నాగరాజు, రమేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

చలో విజయవాడ వాల్‌పోస్టర్‌ను స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. సిపిఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ల శివశంకరరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేవరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. చదువులు, పెళ్లిళ్లు, అనారోగ్యం బారిన పడినప్పుడు ఉపయోగ పడతాయని అగ్రిగోల్డ్‌లో డబ్బులు దాచుకుంటే నిలువునా మోసం చేశారన్నారు. అగ్రిగోల్డ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ ఇప్పటి వరకు అమలు కాలేదని అన్నారు.

ఈనెల 30 నుండి జగనన్న సురక్ష

(మొదటి పేజీ తరువాయి)

సదుపాయాల వివరాలు సేకరించాలని, వాటిని ఒక ప్రత్యేకమైన యాప్‌లో 15 రోజుల్లోపు నమోదు చేయాలని చెప్పారు. ఆ గ్రామానికి 'జగనన్న ఆరోగ్య సురక్ష' బృందం ఎపుడు వస్తారనే విషయం తెలిపి శిబిరం దగ్గరకు తీసుకెళ్లాల్సి ఉంటుందన్నారు. పాఠశాల విద్యార్థుల ఆరోగ్య సమస్యలను సమగ్రంగా గుర్తించి ఆ సమస్యలనూ యాప్‌లో నమోదు చేయాలన్నారు. శిబిరం క్యాంప్ సమయంలో కంటి చూపు సరిగా లేని విద్యార్థులను పరీక్షించి కావలసిన కళ్ల అద్దాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం అమలుకు ఎంపిడిఓ, తహశీల్దార్ పూర్తి బాధ్యత వహించాలని ఆదేశించారు. మండలాన్ని రెండు భాగాలుగా చేసుకొని తహశీల్దార్, ఎంపిడిఓ శిబిరాలు ఏర్పాటు చేయాలని, కార్యక్రమానికి పంచాయతీ కార్యాలయం, పాఠశాల భవంన, హెల్త్ క్లినిక్ నందు ప్రజలకు దగ్గరలో అనుకూలంగా ఉన్న ప్రదేశాన్ని నిర్ణయం చేసుకొని కావాల్సిన అన్ని సదుపాయాలు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమం 45 రోజులపాటు ఉంటుందని, అందుకుగాను ఎన్ఎస్ఎస్ , ఎన్జీవో, రెడ్ క్రాస్ సభ్యుల సేవలు వినియోగించుకోవాలని, వారి సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం వారికి సేవ అభినందన పత్రం అందజేస్తుందన్నారు. ప్రతి క్యాంపుకు ఇద్దరు డాక్టర్లు (ఒకరు గైనకాలజిస్ట్ ఒకరు జనరల్ ఫిజీషియన్), ఒక స్పెషలిస్ట్ డాక్టర్ అందుబాటులో ఉండే విధంగాను, హెల్త్ సెంటర్లో ఇద్దరు డాక్టర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. క్యాంప్ సమయంలో డాక్టర్ల ఏర్పాట్లలో ఏమైనా సమస్యలుంటే ముఖ్యమంత్రి కార్యాలయానికి తెలపాలన్నారు. క్యాంప్‌కు కావలసిన మందులు మరియు సంబంధిత కిట్లు అన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా నుండి కలెక్టర్ లోతేటి శివశంకర్, జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, డిఎంహెచ్ఓ, డిపిఓ, ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నేడు 'సైకిల్ థాన్-వాక్ థాన్' ర్యాలీ

ప్రజాశక్తి-విజయవాడ

స్వచ్ఛమైన గాలి నీలి ఆకాశం లక్ష్యంగా 4వ అంతర్జాతీయ దినోత్సవంను పురస్కరించుకొని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు కార్యక్రమాలను విజయవంతం చేయాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కోరారు. గురువారం ఉదయం ఆరు గంటలకు "సైకిల్ థాన్ - వాక్ థాన్" కార్యక్రమాన్ని ఈట్ స్ట్రీట్ నుండి ప్రారంభించి బెంజ్ సర్కిల్ వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు అనుకూలమైన రవాణా వ్యవస్థ వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలి లక్ష్యంగా సైకిల్ థాన్ - వాక్ థాన్ ద్వారా సందేశాన్ని తెలుపుతూ కాలి నడక , సైకిళ్ళతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వెలంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ ఎం.డి.రుహుల్లా, వైసిపి తూర్పు నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్, డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీశైలజా, ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, కార్పొరేటర్స్ తదితరులు పాల్గొంటారని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

యూసిసికి వ్యతిరేకంగా 19న చలో కలెక్టరేట్

(మొదటి పేజీ తరువాయి)

సంఘాల అధ్యక్షులు మల్లెల రాజు మాట్లాడుతూ పోలీసులు బాధితుల పక్షాన లేకుండా నేరాలు చేసిన వారికి వత్తాసు పలుకుతున్నారన్నారు. లాలాపేట సిఐ సుబ్బారావును వెంటనే సస్పెండ్ చేయాలని, నెహేమ్యాపై నమోదు చేసిన కౌంటర్ ఎఫ్ఐఆర్ వెంటనే ఉపసంహరించుకోవాని డిమాండ్ చేశారు. మతోన్మాదం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడితే చూస్తూ ఊరుకోబోమని ముస్లిమ్ సంఘాల నాయకులు హెచ్చరించారు. అన్ని మతాలు ఐక్యంగా ఉండే సెక్యులర్ దేశంగా కోరుకుంటామని అన్నారు. ముస్లిమ్ నాయకులు ఎమ్‌డి అప్సర్, షేక్ రఫీ మాట్లాడుతూ యుసిసిని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలెవ్వరూ కేంద్రం తీరుపై మాట్లాడక పోవడం దారుణమన్నారు. ముస్లిమ్, క్రిస్టియన్ ఓట్లతో గద్దె నెక్కిన వైసీపీ కేంద్రానికి మద్దతు ఇవ్వడం సరికాదన్నారు. తమపై జరుతుగుతున్న దాడులకు నిరసనగా గుంటూరులో త్వరలో లక్ష మందితో ర్యాలీ చేస్తామన్నారు. ద్వేషం వద్దు దేశం ముద్దు... మనువాదం వద్దు రాజ్యాంగం ముద్దు అని నినాదాలు చేశారు.

గోరంట్ల, చల్లావారిపాలెం కలెక్టర్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

నిర్ధారించుకున్నారు. చనిపోయిన ఓటర్లకు సంబంధించి బిఎల్ఓలకు అందించిన మరణ ధ్రువపత్రాలను పరిశీలించారు. తొలగించిన ఓటర్లు, షిఫ్టెడ్ ఓటర్లకు సంబంధించి బిఎల్ఓలు నమోదు చేసిన వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. క్లెయిమ్స్‌కు సంబంధించి అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం సజావుగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పెన్షన్లు అందుతున్నాయా? ఆరోగ్యశ్రీ కార్డు, రేషన్ కార్డు ఉన్నాయా? ఇంటి వద్దకే వచ్చి వాహనం ద్వారా రేషన్ బియ్యం సకాలంలో అందిస్తున్నారా? అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అమ్మఒడి, ఫీజు రీయింబర్స్‌మెంట్, చేయూత పథకాలు అందుతున్నాయా? అని ఆరా తీశారు. చల్లావారిపాలెం, పోలింగ్ స్టేషన్ నెం.73లో నివాసం ఉంటున్న షేక్.మస్తాన్‌బి తనకు ఇటీవల డ్వాక్రా రుణం రూ.1.50 లక్షలు అందిందని, అయితే తనకు వితంతు పెన్షన్ రావట్లేదని విన్నవించగా, డిఆర్‌డిఎ పీడీ హరిహరనాథ్‌తో కలెక్టర్ ఫోన్‌లో మాట్లాడారు. లబ్ధిదారు నుండి వెంటనే వివరాలు సేకరించి వితంతు పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట గుంటూరు ఆర్‌డిఓ ప్రభాకర్‌రెడ్డి, గుంటూరు తూర్పు, పశ్చిమ తహశీల్దార్లు నగేష్, సాంబశివరావు, విఆర్ఓ గాయత్రి, బిఎల్ఓలు సల్మా, అరుణ కుమారి, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

ఘనంగా కష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక శ్రీ సత్య సాయి విద్యా విహార్ పాఠశాలలో బుధవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణతో అలరించారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు, సత్య సాయి విద్యా విహార్ పాఠశాల హెచ్‌ఎం వై.రమాదేవి, వైస్ ప్రిన్సిపల్ మధురవాణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నకరికల్లులో పట్టపగలు భారీచోరీ

20 సవర్ల బంగారు ఆభరణాలు, రూ.7.50 లక్షలు అపహరణ

ప్రజాశక్తి - నకరికల్లు

పట్టపగలే నకరికల్లు ఇందిరమ్మ కాలనీలో భారీ చోరీ జరిగిన సంఘటన చోటు చేసుకుంది. బుధవారం ఎస్ఐ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం అద్దంకి నార్కెట్ పల్లి హైవే పక్కన నకరికల్లు ఇందిరమ్మ కాలనీకి చెందిన షేక్ .జైనాభి అతని కుమారుడు కరీం భాష కోడలితో కలిసి ఉంటుంది. కోడలు గర్భిణీ కావడంతో నరసరావుపేటలో ప్రైవేటు వైద్యశాలలో హెల్త్ చెకప్ కోసం ఈనెల 5వ తేదీన మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో బయలుదేరి వెళ్లారు. వైద్యశాల నుండి తిరిగి రాత్రి 10 గంటల సమయంలో వచ్చి చూడగా మెయిన్ డోర్ తాళాలు పగలగొట్టి ఉండటాన్ని గమనించారు. ఇంట్లో ఉన్న రెండు బీరువాల తాళాలు పగలగొట్టి చిందరవందర చేసి 20 సవర్ల బంగారు ఆభరణాలు 7.50 లక్షల నగదు దొంగతనం జరిగినట్లు పోలీసులకు తెలిపారు. వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు. పల్నాడు జిల్లా క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ వివరాలు సేకరించారు. చోరీ జరిగిన ప్రాంతాన్ని పల్నాడు జిల్లా క్రైమ్ అడిషనల్ ఎస్పీ ఎస్ కే చంద్రశేఖర్, సత్తెనపల్లి డి.ఎస్.పి బి ఆదినారాయణ, రూరల్ సీఐ ప్రేమయ్య, పరిశీలించారు. షేక్ జైనాబి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు.

చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సత్తెనపల్లి డీఎస్పీ బి.ఆదినారాయణ

ఆటో బోల్తా - యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని కంఠంరాజు కొండూరు గ్రామ పరిధిలో ఉన్న శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం సమీపంలో బుధవారం సాయంత్రం జరిగిన ఆటో ప్రమాదంలో ఒకరు మరణించగా మరొకరికి గాయాలు అయ్యాయి. దుగ్గిరాల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కంఠంరాజు కొండూరు గ్రామానికి చెందిన యువకులు ఆలయం సమీపంలో ఉన్న వాటర్ ప్లాంట్ నుండి వాటర్ క్యాన్లు తమ గ్రామంలో జరిగే ఒక కార్యక్రమానికి సరఫరా చేసేందుకు బాడిగ ఆటోలో బయలుదేరారు. క్యాబిన్లో ఇద్దరు కూర్చోగా మరో ఇద్దరు వాటర్ క్యాన్లు ఉన్న బాడీలో కూర్చున్నారు. ఆలయం వద్ద మలుపు తిరిగే క్రమంలో ఆటో బోల్తా కొట్టింది. దీనితో బాడీలో ఉన్న యువ కులపై వాటర్ క్యాన్లు పడ్డాయి. ఈ క్రమంలో ఆలూరి ఏసుబాబు (20) తలకు రోడ్డు దెబ్బ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు మరో యువకుడు ఆరాధ్యుల వెంకటేశ్వర్లుకు గాయాలయ్యాయి. వెంకటేశ్వర్లుకు వైద్యం నిమిత్తం తెనాలి వైద్యశాలకు తరలించారు. ఏసుబాబును పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఎస్సై ఏ శ్రీనివాసరెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

ఎమ్మెల్యే కు వినతి పత్రం అందిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎస్సీ వర్గీకరణ కోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి

ప్రజాశక్తి -తెనాలి

ఎస్సీ వర్గీకరణకు సంబంధించి పార్లమెంట్‌లో బిల్లు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని కోరుతూ బుధవారం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ను స్థానిక ప్రకాశం రోడ్డులోని ఏ ఎస్ ఎన్ డిగ్రీ కళాశాలలో కలిసి ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 18 నుంచి 22 వరకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరుగుతున్నాయని, ఆ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు బిల్లు పెట్టేందుకు అన్ని పార్టీలు సహకరించాలన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంపై ఒత్తిడి తేవాలని వారు కోరారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకష్ణ మాదిగ పిలుపుమేరకు కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆలపాటి కరుణ, తెనాలి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

ఆరోగ్యశ్రీ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఆరోగ్యశ్రీ పరిధిలో వ్యాధుల నివారణకు చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులతో ముఖ్యమంత్రి సహాయనిధి సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న రొంపిచర్ల మండలానికి చెందిన 11 మంది బాధితులకు రూ 18.50 లక్షల చెక్కులను గుంటూరు రోడ్డులోని వైసిపి కార్యాలయంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య భద్రతకు తమ ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూత నందించడం జరుగుతుందన్నారు.

CHANGE OF NAME

I, **DEEPTHI CHOWDARY LAAVU** (Old Name), W/o.**VAMSI KRISHNA JAMMULA**, resident of D.No: 4-19-45 11th Line, Vikas Nagar, Guntur-522006, A.P. I have changed my name as **DEEPTHI LAVU** (New Name), W/o. **VAMSI KRISHNA JAMMULA**, Hereafter my name is known as **DEEPTHI LAVU** (New Name), W/o. **VAMSI KRISHNA JAMMULA.**

దస్తావేజులు పోయినవి

గుంటూరు సిటీ, పాతగుంటూరు, అల్లీనగర్‌కు చెందిన కామిశెట్టి వెంకటకృష్ణ, తండ్రి : భుజంగరావు గారికి చెందిన దస్తావేజులు పోయినవి. గుంటూరు రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టర్ కాబడిన దస్తావేజు నెం. 34/2010 మరియు లింక్ దస్తావేజు నెం. 70/58, 4189/58 మరియు 4171/58 లను మా ఇంటి నుండి అనగా అల్లీనగర్ నుండి జిరాక్స్ నిమిత్తం బస్టాండ్ సెంటర్‌కు ది.30-8-2023 తేదీన బైక్‌పై వెళుతుండగా జారిపడిపోయినవి. తిరిగి మార్గమధ్యంలో ఎంత వెదికినా దొరకలేదు. కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు తెలియజేయగలరు.

ఇట్లు
కామిశెట్టి వెంకటకృష్ణ,
గుంటూరుసిటీ, గుంటూరుజిల్లా.
సెల్ : 7013009457.

IN THE HIGH COURT OF JUDICATURE AT MADRAS
(Ordinary Original Jurisdiction)
Application No.2735 of 2021
in Tr.C.S. No. 457 of 1995

Union of India, Represented by the Deputy Salt Commissioner, Chennai
... Applicant/Plaintiff

-VS-

Isanya Sivachariar Mutt, Rep. by its Trustees, and 84 others
... Respondents/Defendants

Notice to :
1. A.Krishnamoorthy Residing at Plot No.129, Seetharama Nagar Colony, Shyamala Nagar Extension, Pattapuram, Guntur - A.P. State. **(61st Respondent)**

Please take notice that the above mentioned case is coming up for hearing before the Hon'ble High Court of Madras on 14.09.2023 at 10:30 AM. Hence, make yourself convenient to appear before the Hon'ble Court on 14.09.2023 at 10:30 AM either in person or through your counsel failing which the matter will be decided by the Hon'ble Court in your absence.

V.Chandrasekaran
Counsel for Applicant/Plaintiff

కోర్టు ప్రకటన

In the Court of the AP Co operative Tribunal at Vijayawada
O.P No: 71/2022
Between:-
Kakatiya Mutually Aided thirft ..... **Petitioner**
And
Kodidela ChennakeshavaRao ....**Respondent**

To,
Kodidela Chennakeshavarao, S/o Galeyya, age 48, D.No.10-71-3, Ist floor, Adrsh Public School, Chenchupet, Tenali .
.... **Respondent**

పై నెంబరు పిటీషన్ లో ది.12-09-2023వ తేదికి వాయిదా అయివున్నది. కనుక సదరు వాయిదా రోజు ఉదయం 10.30ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ, లేక మీ న్యాయవాది ద్వారా గానీ,హాజరై ఏమైన ఆక్షేపణలు వున్నయెడల తెలుపు కొనవలెను. లేనియెడల వరోక్షమున విచారించి తీర్మాంచెదరని యిందు మూలంగా తెలియ జేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది 12-09-2023
ఇట్లు:-
చుక్కపల్లి భాను ప్రసాద్, న్యాయవాది.
గుణదల, విజయవాడ.
ఫోన్: 9391451446

విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల చోరులు అరెస్టు

ప్రజాశక్తి - వినుకొండ

విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ల దొంగలను అరెస్టు చేసినట్లు నూజెండ్ల మండలం అయినవోలు ఎస్ఐ అనిల్ కుమార్ బుధవారం తెలిపారు. నూజెండ్ల మండలం ఉప్పలపాడు గ్రామ శివారు గుండ్లకమ్మ నది బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక ఆటోలో నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండటంతో తనిఖీ చేయగా మూడు గోతాల్లో ట్రాన్స్ఫార్మర్ల కాపర్ అచ్చులు, సర్వీస్ వైర్ ముక్కలు తీసుకొని వినుకొండ వైపు వెళ్తుండగా నలుగురు దొంగలను అదుపులోకి తీసుకోవడం జరిగింది అన్నారు. ప్రకాశం జిల్లా పొదిలి, తోక పల్లి గ్రామానికి రాసిగిరి శ్రీను, కనిగిరి పట్టణానికి చెందిన నాగులూరి సుధాకర్, నాగులూరి శాంసం, దర్శి పట్టణానికి చెందిన పోలా అంకాలు గా విచారణలో గుర్తించడం జరిగిందన్నారు. ఈ నలుగురు దొంగలు నూజెండ్ల, వినుకొండ ప్రకాశం జిల్లా సంతమాగులూరు బల్లికురవ అద్దంకి పరిసర ప్రాంతాల్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి కాపర్ వైర్ చోరీ చేసి అమ్ముకుంటారని తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

40 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి - ఫిరంగిపురం :అక్రమంగా విక్రయిస్తున్న 40 క్వార్టర్ బాటిళ్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఫిరంగిపురం ఎస్ఐ బుధవారం తెలిపారు. నుదురుపాడు పోలేరమ్మ గుడి వద్ద మద్యం విక్రయి స్తున్న సమాచారం మేరకు తనిఖీలు చేశామన్నారు. మద్యం విక్రయిస్తున్న జల్లెడ ప్రశాంత్ కుమార్‌ను అదుపులోకి తీసుకుని, అతని వద్ద మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. నింది తుడిని నరసరావుపేట కోర్టుకు తరలించగా, కోర్టు ప్రశాంత్ కుమార్‌కు 14రోజులు రిమాండ్ విధించిందని తెలిపారు.

నలుగురు మట్కా నిర్వాహకులు అరెస్టు

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పొన్నూరులో నిషేధిత మట్కా జూదం నిర్వహిస్తున్న నలుగురిని అర్బన్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ 3500 స్వాధీనం పరుచుకున్నట్లు అర్బన్ ఎస్ఐ రాంబ్రహ్మం తెలిపారు. త్వరలో వీరిని కోర్టులో హాజరు పరుస్తామని ఆయన పేర్కొన్నారు. మండల పరిధి లోని ఎవరైనా అసాంఘిక కార్య క్రమం పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

అభ్యర్థులను ఇంటర్వ్యూ చేస్తున్న కంపెనీల ప్రతినిధులు

'నవోదయ మైత్రి' ఆధ్వర్యంలో జాబ్ మేళా

ప్రజాశక్తి - వినుకొండ

నవోదయ మైత్రి సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని జాషువ కళాప్రాంగణంలో మెగా జాబ్‌మేళా నిర్వహించారు. పది కంపెనీల ప్రతినిధులు పాల్గొనగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 300 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు కె.ప్రసాద్, నాయకులు ఆర్.ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

సత్కారం పొందుతున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులకు రోటరీ క్లబ్ సత్కారం

ప్రజాశక్తి - మాచర్ల

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బుధవారం రాత్రి రోటరీ క్లబర్ ఆఫ్ మాచర్ల ఆధ్వర్యంలో పట్టణంలోని వైభవ్ రెసిడెన్సి అండ్ ఫంక్షన్ హాలులో వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న 10 మంది ఉపాధ్యాయులను సత్కరించారు. వీరందరికీ ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ రామకోటయ్య, ప్రెసిడెంట్ చిన్ని సత్యనారాయణ, సెక్రటరీ పఠాన్ నాగూర్ వలి ఆధ్వర్యంలో 'నేషన్ బిల్డర్' అవార్డును అందజేశారు. విశ్రాంత ఫిజిక్స్ లెక్చరర్ వై.వి.నారాయణ, కెసిపి జనరల్ మేనేజర్ వి.వెంకట రమణ పాల్గొని మాట్లాడారు. రోటరీ అసిస్టెంట్ గవర్నర్ ఇక్కుర్తి శంకర్, జీవీకేఎస్ ప్రసాద్, పందిరి నరసింహారావు పాల్గొన్నారు.

కందిపప్పు ఇచ్చి ఆరు నెలలు!

ప్రజాశక్తి-ముప్పాళ్ల

రేషన్ కార్డుదారులకు సరఫరా అవ్వాల్సిన కందిపప్పు ఆరు నెలలుగా అందడం లేదు. రేషన్ సరుకుల్లో భాగంగా కిలో కందిపప్పును ప్రభుత్వం రూ.67కు సరఫరా చేస్తుంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో రూ.150-160 వరకు ధర పలుకుతుండడంతో పేదలకు భారంగా మారింది. మండలంలో 30 చౌక దుకాణాల పరిధిలో 10,200 వరకు కార్డు దారులున్నారు. ప్రభుత్వం ఇంటికే నిత్యావసర సరుకులను అందజేస్తున్నామని చెబుతున్న అది కేవలం బియ్యానికి మాత్రమే పరిమితమైంది. రేషన్ వాహనాల ద్వారా కందిపప్పు అందక, బహిరంగ మార్కెట్లో కొనలేక కూలినాలి చేసుకునే పేదలు సతమతం అవుతున్నారు. అప్పుడప్పుడూ సరఫరా చేస్తున్నా అది కూడా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ప్రభుత్వాస్పత్రిలో డయాలసిస్ యూనిట్ ప్రారంభం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పేదలకు నాణ్యమైన వైద్య అందించడం, ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం పాటుపడుతోందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం వైద్య రంగంలో ఎన్నో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టిందని చెప్పారు. నరసరావుపేటలోని పల్నాడు రోడ్డులోగల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో డయాలసిస్ యూనిట్ కేంద్రాన్ని ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.45 లక్షలతో 5 డయాలసిస్ యూనిట్, రెండు సర్జికల్ యూనిట్లు నరసరావుపేట ప్రభుత్వ హాస్పిటల్‌కు, పట్టణానికి చెందిన ప్రస్తుతం అమెరికాలో ప్రముఖ కిడ్నీ వైద్యులుగా ఉన్న డాక్టర్ సాగిరెడ్డి పురుషోత్తంబాబురెడ్డి సహకారంతో ఏర్పాటు చేశామన్నారు. గతంలో డయాలసిస్ పేషెంట్లు గుంటూరు, విజయవాడ ప్రాంతాలకు వ్యయప్రయసాలతో వెళ్లాల్సి ఉండేదని, ఇకమీదట ఇక్కడే ఆ సేవలు పొందొచ్చని చెప్పారు. పల్నాడు జిల్లా మాచర్ల, వినుకొండ, పిడుగురాళ్ల పలు దూర ప్రాంతాల వారు ఈ సేవలను పొందాలన్నారు. రూ.57 కోట్లతో నాబార్డ్ సంస్థ ద్వారా నరసరావుపేట ప్రభుత్వ హాస్పిటల్‌కు మరో 250 పడకలకు నిర్మాణం కోసం టెండర్లు పిలవనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో దాతలు కిడ్నీ వైద్యులు డాక్టర్ సాగిరెడ్డి పురుషోత్తం బాబు రెడ్డి, ఆయన కుమారుడు శ్రీకాంత్ రెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, రోటరీ సభ్యులు, ఏరియా హాస్పిటల్ వైద్యులు, వైసిపి నాయకులు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోగులకు అన్నదానం చేశారు.

బొగ్గారపు బ్రహ్మానందంకు డాక్టర్ సినారె అవార్డు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణానికి చెందిన విశ్వజనని ఫౌండేషన్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యవస్థాక చైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందం డాక్టర్ సినారె అవార్డుకు ఎంపికయ్యారు. ఫౌండేషన్ ద్వారా పేదలకు, బ్రహ్మణులకు, నిత్యావసర సరుకులు, వస్త్రాలు, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించిన నేపథ్యంలో ఆయన్ను అవార్డుకు ఎంపిక చేశారు. వచ్చే నెల 10 న తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ రవీంద్రభారతిలో యామిని స్టూడియో ప్రారంభోత్సవంలో యామిని స్టూడియో వ్యవస్థాపక అధ్యక్షులు ప్రణయ్ కుమార్ నీరటి, తెలంగాణ శాసనమండలి ఉప సభాపతి బండారు ప్రకాష్ ముదిరాజ్, తెలంగాణ ఇరిగేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ వేణుగోపాలాచారి నుండి అవార్డును బ్రహ్మానందం అందుకొనున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మానందానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. బ్రహ్మానందం మాట్లాడుతూ ఈ అవార్డు తమ బాధ్యతను మరింత పెంచిందని, రానున్న రోజుల్లో విశ్వజనని ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఇప్పటికే కోడి రామకృష్ణ అవార్డు పొందామని, తమకు సహకరిస్తున్న అందరికీ కృతజ్ఞతలని చెప్పారు.

పిఎసిఎస్ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు

అంగలూరు సమీపంలో ప్రారంభించిన ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు

ప్రజాశక్తి-ఈపూరు

వైసిపి ప్రభుత్వ సహకారంతో పిఎసిఎస్‌లు అభివృద్ధి దిశగా నడుస్తున్నాయని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని అంగలూరు సమీపంలో అంగలూరు పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెచ్ పి కంపెనీ పెట్రోల్ బంకును ఎమ్మెల్యే ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. వనికుంట ఎస్సీ కాలనీ వద్ద ఏర్పాటు చేసిన ఆర్చిని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల అవసరాలకు అనుగుణంగా పిఎసిఎస్‌ల ఆధ్వర్యంలో నాలుగు వ్యవసాయ గోదాములు నిర్మాణం చేపట్టామన్నారు. ఈపూరు సమీపంలో రూ.8 కోట్లతో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం చేపట్టబోతున్నట్లు ప్రకటించారు. నాలుగేళ్ల వైసిపి పాలనలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఇది ఓర్వలేని ప్రతిపక్ష నాయకుడు కోర్టులను ఆశ్రయిస్తున్నారని ఎద్దేవ చేశారు. నియోజకవర్గ పరిసర గ్రామాల్లో అవసరమైన ప్రాంతాల్లో బ్రిడ్జీలు నిర్మిస్తున్నామన్నారు. అయితే జీవీ ఆంజనేయులు ఎమ్మెల్యేగా ఉన్న పదేళ్లలో చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. కొప్పుకొండ, కొచ్చర్ల, దాసులపల్లి, ఇనిమెళ్ల గ్రామాల్లో వందల ఎకరాల ప్రభుత్వ భూములను టిడిపి నాయకులు కాజేశారని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, తహశీల్దార్ అచ్యుత వెంకట సుధాకర్, జెడ్‌పిటిసి టి.చౌడయ్య, వైసిపి మండల కన్వీనర్ కె.దేవరాజ్, ఈపూరు, అంగలూరు సొసైటీ అధ్యక్షులు బొల్లా బుజ్జి, డి.శ్రీనివాసరావు, నాయకులు జి.వెంకట హనుమయ్య, ఎస్.బుచ్చయ్య పాల్గొన్నారు.

పెట్రోల్ బంకును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు

పాదయాత్రే వైసిపి పాలనకు అంతిమ యాత్ర : యరపతినేని శ్రీనివాస్

ప్రజాశక్తి- పిడుగురాళ్ల

నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రపై దాడి చేయటం సరికాదని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. జగన్‌కు అధికారం ఇస్తే కరెంట్ తీగలను పట్టుకున్న చందాగా ప్రజలను ఇబందికి గురిచేస్తున్నారని, యువగళం పాదయాత్ర వైసిపి పాలనకు అంతిమ యాత్రని అన్నారు. పల్నాడు జిల్లాను దోచుకోవడానికే విజయసాయిరెడ్డి ఇన్‌ఛార్జిగా వచ్చారని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వస్తుందని, మహిళల పట్ల అసభ్యకరంగా పోస్టులు పెట్టిన సజ్జల భార్గవ్‌ను గురజాలకు తెచ్చి బుద్ధి చెబుతామని అన్నారు. ఓటర్ల నమోదులో డబుల్ ఎంట్రీలకు అధికారపార్టీ పాల్పడుతోందని, దీనిపై ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. సాగర్ కాల్వల ద్వారా పొలాలకు నీరివ్వలేదని, వ్యవసాయ మోటార్లకు విద్యుత్ కోసం రైతులు ధర్నా చేసినా స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని విమర్శించారు. పిడుగురాళ్ల పట్టణంలో ప్రైవేటు స్థలాలకు రక్షణ కొరవడిందని, ఎవరి స్థలంలో వారు బోర్డులు పెట్టుకోవాల్సిన దుస్థితి నెలకొందని విమర్శించారు. వీటన్నిటిపై ప్రజల్ని చైతన్యవంతం చేస్తామని, ఒకటో తేదీ నుండి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిస్తామని శ్రీనివాసరావు చెప్పారు.

'యువగళానికి ప్రజల స్పందన తట్టుకోలేకే విదేశాలకు సిఎం జగన్'

ప్రజాశక్తి - మేడికొండూరు

యువగళం పాదయాత్రలో ప్రజల స్పందన తట్టుకోలేక, జగన్ పాదయాత్ర మైలురాయిని దాటిపోతుందనే భయంతో యువగళం పాదయాత్రలో అల్లర్లు సృష్టించి లండన్ పర్యటనకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వెళ్లారని తెలుగు యువత గుంటూరు జిల్లా కార్యదర్శి బొక్క లక్ష్మణ్ విమర్శించారు. మండల కేంద్రమైన మేడికొండూరులో బుధవారం సాయంత్రం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ యువగళం వాలంటీర్ల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని, వారిపై కేసులు ఎత్తేయకుంటే ఆందోళనలు చేస్తామని అన్నారు. 200 రోజులుగా ఎక్కడా లేని అక్రమ అరెస్టులు ప్రశాంతంగా ఉండే గోదావరి జిల్లాలలోనే ఎందుకు జరుగుతున్నాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్ పాదయాత్రకు దక్కిన రికార్డు మరొకరికి దక్కకూడదనే అక్కసుతోనే లోకేష్ పాదయాత్ర 3 వేల వేల కిలోమీటర్ల మైలురాయిని దాటిపోకుండా ఇలా చేశారన్నారు. 2019 ఎన్నికలకు ముందు కూడా ఇదేమాదిరిగా గోదావరి జిల్లాలోనే అల్లర్లు జరిగిన విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు.

న్యామతుల్లాకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

ప్రజాశక్తి పెదకూరపాడు

పెదకూరపాడు ఆనందపేట మండల పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న న్యామతుల్లా పెదకూరపాడు నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఎమ్మెల్యే నంబూరు శంకరరావు నుండి అందుకున్నారు. ఈయన 2008 డీఎస్సీలో ఉపాధ్యాయునిగా ఎంపికై రెంటచింతల మండలంలో పనిచేసి బదిలీపై పెదకూరపాడు వచ్చారు. 2017 నుండి పెదకూరపాడు ఆనందపేట యంపిపి స్కూల్‌లో పనిచేస్తున్నారు.

పొంగి ప్రవహిస్తున్న కోటేళ్లవాగు

ప్రజాశక్తి - తుళ్లూరు

అధిక వర్షాల కారణంగా మండల పరిధిలోని పెదపరిమి కోటేళ్ళ వాగు పొంగి ప్రవహిస్తోంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షంతో ఎగువ ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున నీరు కోటేళ్ళవాగు లోకి చేరు తుండడంతో పొంగి లో లెవెల్ చాప్టా మీదుగా ఆర్ అండ్ బి రోడ్డు పై నుంచి దిగువకు ప్రవహిస్తోంది. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది.

రాజధాని రాకపోకలకు ఇబ్బంది..?

అధిక వర్షాల కారణంగా రాజధాని అమరావతికి రాకపోకలకు ఇబ్బంది తలెత్తే అవకాశం ఉంది. గుంటూరు, పరిసర ప్రాంతాల నుంచి సచివాలయం, హైకోర్టుకు ఉద్యోగులు, సిబ్బంది తమ వాహనాలు, బస్సుల్లో ప్రయాణం సాగిస్తుంటారు. కోటేళ్ళవాగులోకి పెద్ద ఎత్తున నీరు వచ్చి పొంగి లో లెవెల్ ఛప్టా మీదుగా ఆర్ అండ్ బి రోడ్డు పై ప్రవహిస్తే రాకపోకలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. గతంలోనూ అధిక వర్షాల కారణంగా రాజధాని అమరావతికి రాకపోకలకు ఆటంకం ఏర్పడటం తెలిసిందే.

చేలల్లోకి చేరిన నీరు..

పెదపరిమిలోని కోటేళ్ళ వాగు పొంగి ప్రవహిస్తుండడంతో సమీపంలోని చేలల్లోకి వర్షం నీరు చేరింది. పత్తి మిరప చేలల్లోకి పెద్ద ఎత్తున నీరు వచ్చి చేరుతోంది. రాజధాని నిర్మాణం నుంచి మినహాయిం చడంతో పెద పరిమి, వడ్డమాను, హరిశంద్రపురంలో పంటల సాగు ప్రక్రియ కొనసాగుతోంది.

రోడ్డు తీరు ఇలా....

రాకపోకలు సాగేదెలా..?

అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

రోడ్డుపై గుంతల్లో నిల్వ ఉన్న వర్షం నీళ్లు

ప్రజాశక్తి - కాకుమాను

కాకుమాను మండలం పరిధిలోని కొమ్మూరు గ్రామం నుండి కాకుమాను మండలంకు వెళ్లే ప్రధాన రహదారి ప్రమాద భరితంగా మారింది. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవట్లేదుఅని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు ఈ తీరుగా ఉంటే తాము ఎలా ప్రయాణాలు కొనసాగించాలని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిన ప్రయాణించాలంటే వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని ఆరోపిస్తున్నారు. మంగళవారం కురిసిన వర్షానికి రోడ్డుపై గుంటలలో నీరు నిల్వ ఉండి ప్రయాణానికి ఆటంకంగా మారిందని, రాత్రి సమయంలో ఈ రోడ్లు లో ప్రయాణం చేయాలంటే ప్రయాణం మానుకుంటున్నా అని స్థానికులు తెలిపారు. సంబంధిత అధికారులు రహదారిని మరమ్మతు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డు సరిగా లేక అంచున బస్సు నడుపుతున్న డ్రైవర్

వడ్డేశ్వరం జడ్‌పి హైస్కూల్ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఏంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు బుధవారం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ మహానగర్ వారి ఆధ్వర్యంలో 31 మంది ఉపాధ్యాయులకు ఘన సత్కారం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సుబ్బారావు అధ్యక్షత వహించారు.లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ మహానగర్ ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ అన్నపురెడ్డి కోటిరెడ్డి, లైన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ వక్కలగడ్డ భాస్కరరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా డిస్టిక్ గవర్నర్ అన్నపురెడ్డి కోటిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వత్తి ఘనమైనదని అన్నారు. తల్లిదండ్రుల తర్వాత ఉన్నతమైన విలువలను నేర్పించేది గురువులు మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం టెక్నాలజీని అందిపుచ్చుకొని నేటి విద్యార్థిని విద్యార్థులను ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి ఉపాధ్యాయులు పునాది వేస్తారని ఆయన అన్నారు. వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు 31 మందిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ మహానగర్ అధ్యక్షులు ఎన్.వి గుప్తా, లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ సెక్రటరీ కె ఉమామహేశ్వరరావు, వెంకటేశ్వర్లు, లయన్ కాకుమాను జోజప్ప, ఉపాధ్యాయులు రామచంద్ర రావు, రామచంద్రారెడ్డి, కే సుందర్ రావు, పద్మావతి, శ్రీనివాసరావు, డివి రమణమ్మ, సత్యనారాయణ తదితర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

1359వ రోజుకు రాజధాని రైతుల దీక్షలు

ప్రజాశక్తి - తుళ్లూరు

అమరావతి మా శ్వాస..ధ్యాస.. మా గళం వినిపిస్తూనే ఉంటామని రైతులు, రైతు కూలీలు, మహిళలు మరోసారి స్పష్టం చేశారు. రాజధాని అమరావతి అజరామరం.. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా అంతిమ విజయం రైతులు,రైతు కూలీలు, మహిళలదే నన్నారు.రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించాలని చేస్తున్న దీక్షలు బుధవారంతో 1359 వ రోజుకు చేరాయి. తుళ్లూరు, అనంతవరం, నెక్కల్లు, వెంకట పాలెం, తాడికొండ తదితర గ్రామాల్లో దీక్షలు సాగాయి. వృద్ధుల నుంచి చిన్నారుల వరకు ప్ల కార్డ్ లు చేతబట్టి బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులు వెలిగించారు.

అనంతవరంలో రైతుల దీక్షలు

జ్యోతిప్రజ్వలన చేస్తున్న చైర్మన్, తదితరులు

శ్రీమేధ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

శ్రీమేధ విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక బండ్లమూడి గార్డెన్స్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంస్థ చైర్మన్ అన్నా నందకిషోర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యతను, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను కొనియాడారు. ముఖ్యవక్తగా సిఎ హరనాధబాబు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అధ్యాపకులను సంస్థ సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా శ్రీలక్ష్మి సన్మానించారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

జైన్ డైరెక్టర్ మున్నాను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

గురువులు మార్గనిర్దేశకులు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థి జీవితంలో తల్లిదండ్రుల తర్వాత గురువులదే ముఖ్యమైన స్థానం అని జైన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ పి.కనకదుర్గ అన్నారు.ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జైన్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు స్కూల్ డైరెక్టర్ మొహమ్మద్ మున్నాను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది, వారిలో విద్య పట్ల ఆసక్తిని పెంచుతున్న స్కూల్ డైరెక్టర్ అభినందనీయులన్నారు. మున్నా మాట్లాడుతూ గురుపూజోత్సవాన్ని ఏ పనిలోనైనా గురువుల వల్లే గుర్తింపు లభిస్తుందని ఆయన చెప్పారు కార్యక్రమంలో జైన్ హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బిహెచ్ కాలేజీలో టీచర్స్‌డే, కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక బిహెచ్ మహిళా డిగ్రీ కాలేజిలో జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో టీచర్స్‌డే, కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణుడు, రాధా గోపికలుగా విద్యార్థినులు వేషధారణలతో నృత్యాలు చేశారు. పలు పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ డాక్టర్ బి.విజయభాస్కర్, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కౌశల్యాదేవి, వైస్ ప్రిన్సిపాల్ ఎ.రాధామాధవి పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ అధికారి మాధవపెద్ది గిరిజ, కె.లక్ష్మీదీప్తి, అధ్యాపకులు సంధ్య, భారతి, పద్మావతి పాల్గొన్నారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

సత్కారం పొందుతున్న ఉపాధ్యాయులు

గీతాంజలి స్కూల్లో టీచర్స్ డే సంబరాలు

ప్రజాశక్తి - వినుకొండ

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని గీతాంజలి స్కూల్ ఆవరణలో రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో బుధవారం వేడుకలు నిర్వహించారు. వినుకొండ పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులుగా పని చేస్తున్న బెజవాడ వెంకట నాగేశ్వరరావు, జె.వెంకట నారాయణ, షేక్ కరిముల్లా, ఎం.రవిబాబు, ఎం.వెంకటేశ్వర్లు, బి.విజయలక్ష్మి, ఆర్.సుజాత, పి,.విజయలక్ష్మి, ఎం. పద్మావతి, ఎం.లావణ్యను సత్కరించి నేషనల్ బిల్డర్ అవార్డ్సను ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి సయ్యద్ జఫ్రుల్లా హాజరవగా రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఎ.శ్రీనివాసరావు, రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ అధ్యక్షులు కోటేశ్వరరావు, సెక్రెటరీ జి.గురు నాథం, ట్రెజరర్ నాయబ్ రసూల్, సభ్యులు బి.నాగరాజు, సి.హెచ్. నాగరాజు, శ్రీనివాసరావు, బాజీ పాల్గొన్నారు.

ప్రత్యేక వేషధారణల్లో విద్యార్థులు

గీతమ్స్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక నరసరావుపేట రోడ్డులోని గీతమ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో బుధవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. రంగవల్లులు వేశారు. గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ సిహెచ్ నారాయణ, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక 11వ వార్డు రైలుపేటలోని కాల్వ అనిల్ ఇల్లు విద్యుద్ఘాతంలో దగ్ధమైన నేపథ్యంలో బాధిత కుటుంబానికి టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం, బియ్యం, వంట సామాగ్రి, దుస్తులను బుధవారం అందజేవారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, వెంటనే ఇల్లు మంజూరు చేయడంతోపాటు అర్థిక సాయమూ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు పి.అయుబ్ ఖాన్, నాయకులు సౌదాగర్ జానీబాష, గోల్డ్ కరిముల్ల, దస్తగిరి, అక్బర్ బాషా, ఖరీం పాల్గొన్నారు.

సాయం అందిస్తున్న జీవీ ఆంజనేయులు

ప్రమాదభరితంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం

పూరాతన భవనం కావడంతో శ్లాబు, గోడలకు బీటలు - భయపెడుతున్న పెచ్చులు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఆ కార్యాలయంలో 15 మంది ప్రభుత్వ ఉద్యోగులు పనిచేస్తుంటారు. ఆ కార్యాలయం మీద ఆధారపడి 30 మంది వరకు స్టాంప్ వెంటర్లు, దస్తావేజు లేఖర్లు ఆ పరిసరాల్లోనే పని చేస్తుంటారు. వీరు కాకుండా మరో 500 మంది వరకు మధ్య వర్తులు, వందలమంది కక్షిదారులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. రోజుకు 70 నుండి 120 వరకూ డాక్యుమెంట్లు ఈ కార్యాలయంలో రిజిస్టర్ అవుతుంటాయి. దీనిద్వారా ప్రభుత్వానికి రూ.30 లక్షలకు పైగానే ఆదాయం వస్తుంటుంది. అయితే సదుపాయాలు మాత్రం ఆ స్థాయిలో లేవు.

స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కనీస వసతులు లేకపోవడంతోపాటు 1926 నాటి నిర్మాణం కావడంతో భవనం దెబ్బతింటోంది. దంతెలతో అడ్డంగా దూలాలను పెట్టి దానిపై సున్నం, బంక మట్టితో నిర్మించారు. దూలాలపై సున్నపు లాజ్‌తో స్లాబ్ వేశారు. అయితే పురాతన భవనం కావడం, దీర్ఘకాలంగా మరమ్మతులు లేని కారణంగా దూలాలు ఊడిపోయే దశకు చేరుకున్నాయి. గోడలు పెచ్చులూడుతున్నాయి. కొన్ని విషయపురుగులు సైతం గోడ పగుళ్లలోకి చేరుతున్నాయి. కార్యాలయానికి వివిధ అవసరాల నిమిత్తం వచ్చేవారు పలు సందర్భాల్లో పురుగులను చూసి భయాందోళనలకు గురైన సందర్భాలు అనేకం. మరోవైపు అప్పుడప్పుడూ పెచ్చులూడుతుంటాయని, అవి తమమీద పడతాయేమోనని కక్షిదారులు, వెండర్లు, రైటర్లు భయపడుతూన్నారు. స్లాబ్ సైతం పగుళ్లు రావడంతో వర్షం పడినప్పుడు వాటి నుండి నీరు కార్యాలయంలోకి వస్తోంది. ఈ నీటి వల్ల దూలాలూ మరింత బలహీనం అవుతున్నాయి. అవి ఊడిపడిపోతాయేమోనని సిబ్బంది ఆందోళనకు గురవుతున్నారు. ఇదిలా ఉండగా కార్యాలయంలో ఫ్యాన్లు సరిగా పనిచేయకపోవడం, తాగునీటి వసతి లేమి, కూర్చోవడానికి కూర్చీలైనా లేక కక్షిదారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో భవనానికి పటిష్టంగా మరమ్మతులైనా చేయించాలని, కొత్త భవనమైనా నిర్మించాలని, సదుపాయాలు సైతం సమకూర్చాలనే డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి.

నేనేమీ అవినీతికి పాల్పడ్డం లేదు : రఫాని

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మున్సిపల్ కార్యాలయంలో అవినీతి జరిగిందని ప్రతిపక్ష కౌన్సిలర్లు రుజువుల్లేని ఆరోపణలు చేయడం సరికాదని మున్సిపల్ చైర్మన్ ఎస్.కె.రఫానీ అన్నారు. మంగళవారం తన ఛాంబర్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జనన, మరణ ధ్రువపత్రాలు విషయంలో తీవ్రమైన అవకతవకలు జరిగాయని ఆరోపించారని, అంతా ఆన్‌లైన్‌లో జరుగుతుంటే అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. చెత్త పన్నులో రశీదు ఇవ్వకుండా డబ్బులు వసూలు చేస్తున్నారని, వారికెవరైనా ఫిర్యాదు చేశారా? అని అన్నారు. రిజిస్ట్రేషన్‌లో ఒక్కో ఇంటికి రూ.300 వసూలు చేసినట్లు ఆరోపించారని, అయితే అందులో రూ.200 రిజిస్ట్రేషన్ యూజర్ చార్జీల కింద ఖర్చు పెట్టాల్సి ఉందనే విషయం వారు గుర్తించాలన్నారు. అమృత పథకంలో రూ.90 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారని, మున్సిపాలిటీకి నెలకు రూ.7-8 కోట్లకంటే ఎక్కువ వసూలు కావడం లేదని, అందులో జీతాలు, ఇతర ఖర్చులు ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. అమృథ పథకంతో మున్సిపాల్టీకి సంబంధం లేదని, ప్రజారోగ్య శాఖకు చెందిందని, అందులోనూ రూ.30 కోట్లకు గాను రూ.16 కోట్ల వచ్చాయని, ఇవన్నీ ఆన్‌లైన్‌లో ఉంటాయని చెప్పారు. తానేమీ అవినీతికి పాల్పడ్డం లేదని, ఒకవేళ ప్రతిపక్ష కౌన్సిలర్ల వద్ద ఆధారాలుంటే నిరూపించాలని అన్నారు.

జగన్ పాలనకు మంగళం పాడే యువగళం : పుల్లారావు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

యువగళం.. జగన్ పాలనకు మంగళం పాడే యాత్రని, అందుకే తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లో యాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు అన్నారు. పట్టణంలోని తన నివాసంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. జగన్ రాక్షస పాలనలో బాధితులే నిందితులవుతున్నారని, వైసిపి గూండాలు దాడి చేసి యువగళం వాలంటీర్లను అరెస్టు చేయడం దుర్మార్గమని అన్నారు. రాళ్లదాడిలో గాయపడిన వాలంటీర్లకు వైద్యం చేయించాల్సింది పోయి పోలీస్ వాహనాల్లో తిప్పడమేంటని ప్రశ్నించారు. యువగళం కార్యకర్తలకు ఏమైనా జరిగితే వైసిపి ప్రభుత్వానిదే బాధ్యతని, వారిని సత్వరమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యువగళం పాదయాత్రను భగ్నం చేసేందుకు మొదట్నుంచీ సిఎం జగన్ కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. టిడిపి పాలనలో చంద్రబాబు కనుసైగ చేస్తే జగన్ పాదయాత్ర చేసేవారా? అని ప్రశ్నించారు. పోలీసులు ఇప్పటికైనా చట్టబద్ధంగా వ్యవహరించాలని, కొన్ని నెలల్లో వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ తథ్యమని అన్నారు.

విలేకర్లతో మాట్లాడుతున్న నాయకులు

వీధి విక్రేతల వద్ద వసూళ్లు నిలుపుదల

ప్రజాశక్తి - దాచేపల్లి

రోడ్ల వెంట బండ్లపై విక్రయాలు చేసేవారి వద్ద రోజువారీ పన్ను వసూళ్లు నిలిపేయాలనే తీర్మానంపై పల్నాడు బలహీన వర్గాల ఐక్యవేదిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మండల కేంద్రమైన దాచేపల్లిలోని కార్యాలయంలో నాయకులు బుధవారం విలేకర్లతో మాట్లాడారు. చిరు విక్రేతల వద్ద సంత్రీ మార్కెట్ ద్వారా రోజు వారి వసూలు నిలుపుదల చేస్తూ తీర్మానం చేసిన నగర పంచాయతీ చైర్‌పర్సన్ కె.సుబ్బమ్మ సాంబయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ షరీఫ్, 20వ వార్డు ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, వేదమని, నాగుల్ మీరా, బి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

గ్రామంలో పర్యటిస్తున్న కొమ్మాలపాటి శ్రీధర్

పాటిబండ్లలో మాజీ ఎమ్మెల్యే ప్రచారం

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని పాటిబండ్లలో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ బుధవారం పర్యటించారు. టిడిపి మేనిఫెస్టోపై ప్రచారం చేశారు. అవినీతి ప్రభుత్వాన్ని, ధరలు పెంచే ప్రభుత్వాన్ని సాగనంపాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రమేష్, నాయకులు బాలిరెడ్డి, సుభాని పాల్గొన్నారు.

ఇదిలా ఉండగా యువగళం పాదయాత్రపై దాడిని శ్రీధర్ ఖండించారు. టిడిపి శ్రేణులపై పదేపదే కేసులు నమోదు చేయడం వైసిపి దుర్మార్గ పాలనకు పరాకాష్టన్నారు. ఈ పాలనకు ప్రజలు త్వరలోనే చరమగీతం పాడతారని అన్నారు.

క్యాంటీన్ వద్ద భోజనం సరఫరా చేస్తున్న నాయకులు

90 రోజులకు అన్న క్యాంటీన్ నిర్వహణ

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక పత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ల సేవలు బుధవారం నాటికి 90 రోజులకు చేరాయాని తిరుమలశెట్టి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక గడియార స్తంభం, ఎన్‌ఆర్‌టి సెంటర్లలో ఏర్పాటు చేసిన రెండు అన్న క్యాంటీన్ల వద్ద రోజుకు వెయ్యిమందికి భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జె.బుచ్చిబాబు, ఉదయ్‌శంకర్ సింగ్ పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన నూతన సిఐ

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

బాపట్ల జిల్లా బాపట్ల పట్టణ సిఐగా విధులు నిర్వహిస్తున్న కృష్ణయ్య ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా నరసరావుపేట రూరల్ సిఐగా బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన ఆయన బుధవారం పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కృష్ణయ్య గతంలో నరసరావుపేట 2వ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐగానూ పని చేశారు. విధులు సమర్థవంతంగా నిర్వహించి పజల రక్షణ, భద్రత కోసం కృషి చేయాలని, శాంతి భద్రతల పరిరక్షణకు పాటు పడాలని సిఐకి ఎస్పీ సూచించారు.

నిర్మించారు... వదిలేశారు...

మందుబాబులకు అడ్డాగా షాపింగ్ కాంప్లెక్స్

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ఆదాయ సమపార్జనకు ప్రజాధనం వెచ్చించి నిర్మించిన నిర్మాణాలు మందు బాబులకు కేరాఫ్‌గా మారుతున్నాయి. నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట 2013లో సుమారు రూ.11 లక్షల వ్యయంతో తొమ్మిది దుకాణాలను నిర్మించారు. తమకే దుకాణాలను కేటాయించాలంటూ పాత దుకాణం దారులు కోర్టును ఆశ్రయించారు. దశాబ్ద కాలంగా దుకాణాలు ఖాళీగా ఉన్నాయి. లక్షలాది రూపాయల ప్రజాధనం వెచ్చించిన ఫలితం బూడిదలో పోసిన పన్నీరు అయిన చందంగా మారింది.

దశాబ్ధకాలంగా పెండింగ్

దశాబ్ద కాలంగా కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండటంతో షాపులు నేటికీ తెరుచుకోలేదు. కోర్టులో కేసు ను పరిష్కరించుకోవటం పై అధికారులు శ్రద్ధ పెట్టలేదు. దుకాణాల వద్దనే నిత్యం మందు బాబులు పగలూ రాత్రీ తేడా లేకుండా బహిరంగంగా మద్యం పలు సందర్భాల్లో గంజాయి సేవిస్తున్నారు. కార్పొరేషన్ కార్యాలయంలో ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే సమీక్షలు నిర్వహించి తిరిగి వెళ్లే సందర్భాల్లోనూ ఆకతాయిలు మున్సిపల్ షాపులో ఎదుట మద్యం సేవిస్తున్న దశ్యాలు వారికీ దర్శనమిచ్చాయి. అయినా కోర్టులో కేసును పరిష్కరించుకొని దుకాణాలను వినియోగంలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేయటం లేదన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి.

ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఎమ్మెల్యే ఆర్కే

ప్రజాశక్తి - తాడేపల్లి

ఎంటిఎంసి పరిధిలోని సంస్థ పరిధి తాడేపల్లి ప్రకాష్‌నగర్‌లోని డాక్టర్ వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే ఆర్కే బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యాధికారిణితో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆసుపత్రికి సంబంధించిన మౌలిక వసతులు గురించి ప్రజలకు అందిస్తున్న వివిధ రకాల వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే నగరపాలక సంస్థ పరిధిలోని గణపతి నగర్ యుపిహెచిసికి నేషనల్ క్వాలిటీ స్టాండర్డ్ గుర్తింపు లభించిందని, ఎంటిఎంసి పరిధిలోని 9 అర్బన్ హెల్త్ సెంటర్లకు కూడా ఈ గుర్తింపు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. సంబంధిత వైద్యాధికారులను ఆయన కోరారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి మెరుగైన వసతుల కల్పన ధ్యేయంగా పలు అంశాలను గుర్తించి సంబంధిత అధికారులను పూర్తయ్యేలా చూడాలని కోరారు. కార్యక్రమం వైసీపీ నాయకులు బి. వేణుగోపాల స్వామి రెడ్డి, ఈదులముడి డేవిడ్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని వినతి

ప్రజాశక్తి-గుంటూరు : ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు బుధవారం గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమితి నాయకులు మాట్లాడుతూ భారత దేశంలో సామాజిక న్యాయం కోసం షెడ్యులు కులాలను ఎబిసిడిలుగా మార్చాలని కోరారు. ప్రభుత్వాలు మారుతున్నా తరచూ అన్యాయం జరుగుతూనే ఉందన్నారు.బిసిల సామాజిక న్యాయం కోసం వారికి ఎబిసిడిలుగా విభజించిన విధంగా ఎస్సీలలో ఉన్న 59 ఉపకులాలను కుడా వర్గీకరణ చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీల భవిష్యత్ కోసం అండగా ఉండాలని కోరారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపే విధంగా వైసిపి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

మణిపూర్‌లో మారణహోమాన్ని ఆపాలి

ప్రజాశక్తి-గుంటూరు : మణిపూర్ రాష్ట్రంలో నాగా, కుకి ఆదివాసిలపై జరుగుతున్న మారణహోమాన్ని ఆపాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్య దర్శివర్గ సభ్యులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మణిపూర్, హర్యానాలో హింసను ఖండిస్తూ బుధవారం అరండల్ పేటలోని మాదాల నారాయణ స్వామి భవనంలో సభ నిర్వహించారు. ఈ సభలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, బీరేన్ సింగ్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలని, ప్రధాని మోదీ, హెూంమంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు నెలలుగా మణిపూర్ అగ్నిగుండంగా మారిందని దానికి ఆ రాష్ట్రప్రభుత్వమే కారణమని అన్నారు. మోదీ ప్రభుత్వం అధికారాన్ని దక్కించుకోవడానికి, పాలనను సుస్థిరం చేసుకోవడానికే నరమేధం చేస్తుందని విమర్శించారు. 2002లో గుజరాత్ మారణకాండను సష్టించిన మోదీ, అమిత్ షాలే నేడు మణిపూర్ రాష్ట్రానికి చిచ్చు పెట్టారని అన్నారు.మోడీ, అమిత్‌షా మణిపూర్ హింస పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరి స్తున్నారని అన్నారు. ఈ సభకు పిఒడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్.విష్ణు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు యు.గనిరాజు, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి ఎన్.వి.కృష్ణ ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు డి.శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు

7 వేలమందికి అన్నదానం

ప్రజాశక్తి - తాడేపల్లి

ఎంటిఎంసి పరిధిలోని తాడేపల్లి మెయిన్ రోడ్డులో శ్రీ కృష్ణ మందిరంలో బుధవారం శ్రీ కష్ణ యూత్ ఆధ్వర్యంలో శ్రీకష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా 7వేల మందికి అన్నదానం చేశారు. శ్రీకష్ణ జన్మాష్టమి వేడుకలలో ఎమ్మెల్యే ఆళ్ల రామకష్ణారెడ్డి, గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్, నిమ్మకాయల రాజ్ నారాయణ, మాజీ యాదవ్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ దానబోయిన సుందరరావు యాదవ్ తాడిబోయిన నాగేశ్వరరావు (టి.ఎన్.ఆర్) ఎంటిఎంసీ డిప్యూటీ కమిషనర్ బిక్కి రెడ్డి శివారెడ్డి, పంచాయతీరాజ్ అకౌంట్ ఆఫీసర్ జి.వీరాంజనే యులు తదితరులు పాల్గొన్నారు.

పర్యటనలో అధికారులకు సూచనలు ఇస్తున్న ఎమ్మెల్యే ముస్తఫా

పలు వార్డుల్లో ఎమ్మెల్యే ముస్తఫా పర్యటన

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 14, 15, 17 వార్డుల్లో ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా బుధవారం విస్తతంగా పర్యటించారు. స్థానిక ప్రజల నుంచి సమస్య లను అడిగి తెలుసు కున్నారు. అనంతరం సైడ్ కాలవలు, లీకైన డ్రైనేజీలు చూసి పారిశుధ్య సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మరమ్మ తులు చెయ్యాలని జిఎంసి సిబ్బందికి సూచించారు. కార్యక్ర మంలో వార్డు కార్పొరే టర్లు రామబోయిన అజయ్, ఫర్జన, వేముల జ్యోతి శ్రీనివాస్, వైసీపీ నాయకులు బికారీ తదితరులు పాల్గొ న్నారు. అనంతరం 2వ డివిజన్‌లో వైసీపీ గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నూరీ ఫాతిమా ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

చిరు వ్యాపారులకు బండ్లు పంపిణీ

ప్రజాశక్తి మంగళగిరి

పట్టణంలోని ఎనిమిది మంది చిరు వ్యాపారులకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో బుధవారం టిఫిన్, తోపుడుబండ్లను టిడిపి మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి టీ జానకి దేవి, టిడిపి నాయకులు షేక్ రియాజ్, జి దుర్గారావు, జే వి సుబ్బారావు, షేక్ సుభాని పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణ పరిధిలో మహాలక్ష్మి చెట్టు సెంటర్లో కార్పొరేషన్ సాధారణ నిధులు 75 లక్షల రూపాయలతో నిర్మించిన గంగ భగీరథ సగర కమ్యూనిటీ హాల్ను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ల రామకష్ణారెడ్డి, జాయింట్ కలెక్టర్ రాజకుమారి, కార్పొరేషన్ కమిషనర్ యు శారదా దేవి, తాసిల్దార్ జి వి రాంప్రసాద్, ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి, సగర సంగం నాయకులు పి సాంబశివరావు, కే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను నాటిన ఎమ్మెల్యే ఆర్కే

మంగళగిరి పట్టణ పరిధిలోని మన్యం వారి వీధిలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఉద్యానవనంలో బుధవారం ఉసిరి, మామిడి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆళ్ల రామకష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంత రావు, ప్రముఖ వైద్యులు ఎం వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

సత్కారం అందుకుంటున్న హకీం జాని

హకీం జానికి వాసవి క్లబ్ కింగ్స్ సత్కారం

ప్రజాశక్తి-తెనాలి : పట్టణానికి చెందిన ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, ప్రముఖ బాలసాహితీవేత్త షేక్ అబ్దుల్ హకీం జానిని వాసవి క్లబ్ కింగ్స్ తరఫున బుధవారం సత్కరించారు. స్థానిక గంగానమ్మపేటలోని క్లబ్ కార్యాలయంలో కేంద్రస్థాయిలో జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా వివిద రంగాల్లో సేవలందంచిన వారిని సత్కరిస్తున్న నేపథ్యంలో పత్రికా రంగంలో విశేష సేవలందించిన షేక్ అబ్దుల్ హకీం జానిని ఎంపిక చేసి సత్కరించారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ కింగ్స్ అధ్యక్ష, కార్యదర్శులు పివివి సత్యనారాయణ, కె.శ్రీనివాస్, సిహెచ్ రామ్మోహనరావు, జిల్లా ఇన్‌చార్జిలు కె.సుమన్, ఎ.నాగమురళీధరరావు, సిహచ్ లీలారాణి పాల్గొన్నారు.

టిడిపి మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మాజీ మంత్రి నక్కా ఆనందబాబు

ప్రజాశక్తి-తెనాలి

బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ పేరుతో రూపొందించిన టిడిపి మిని మేనిఫెస్టోను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పిలుపునిచ్చారు. స్థానిక నాజరుపేట ఎన్టీఆర్ కన్వెన్షన్‌లో బాబు ష్యూఉ్యరిటీ భవిష్యత్‌కు గ్యారంటీపై బుధవారం నిర్వహించిన వేమూరు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో నాయకులు, కార్యకర్తలతో ఆయన చర్చించారు. తొలుత టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి టిడిపి అధినేత చంద్రబాబునాయుడుతోనే ముడిపడి ఉందన్నారు. మేనిఫెస్టోలో మహిళలు, రైతులు, యువత, వెనుకబడిన తరగతుల సాధికారత వంటి ఆచరణాత్మకమైన సిద్ధాంతాలను పొందుపరచినట్లు చెప్పారు. మహాశక్తి, యువగళం, అన్నదాత పథకం, ఇంటింటికి రక్షిత తాగునీరు, బిసిల రక్షణ చట్టం, పూర్ టు రిచ్ వంటి పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ వివిధ విభాగాల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

9న జాతీయ లోక్ అదాలత్ : ఎస్పి

ప్రజాశక్తి - గుంటూరు సిటి

ఈనెల 9న జరిగే జరగే జాతీయ మెగా లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా ఎక్కువగా కేసులు పరిష్కరం అయ్యేలా చూడాలని గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ అధికారులకు తెలిపారు. న్యాయసేవాధికార సంస్థల సూచనలతో జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో 9న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను నిర్వహించ బడుతున్నట్లు, రాజీ చేయదగ్గ క్రిమినల్, సివిల్, రోడ్డు ప్రమాదాలు, కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులలో ఇరుపక్షాల సమ్మతితో పరిష్కరమార్గం, చూపాలని అదేవిధంగా కోవిడ్ కేసులు తో పాటు ఎక్సైజ్ కేసులను కూడా వీలైనంతవరకు ఎక్కువగా కేసులు డిస్పోజల్ అయేలా చేయాలని , పోలీస్ అధికారులకు ఎస్పీ తెలిపారు.

మాట్లాడుతున్న ఎస్పి ఆరిఫ్ హాఫీజ్

పాఠశాలల్లో ఘనంగా కృష్ణాష్టమి

రాధాకృష్ణుల వేషధారణలతో చిన్నారులు

ప్రజ్ఞ హైస్కూల్లో ..

ప్రజాశక్తి-గుంటూరు :స్థానిక నగరంపాలెంలోని ప్రజ్ఞ మెడి, టెక్నో పాఠశాలలో కష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. శ్రీకష్ణుడు, యశోద, రాధ, గోపికల వేషధారణలతో చిన్నారులు అలరించారు. పాటలు, నృత్యాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్ మాట్లాడుతూ భారతీయ సాంస్కృతిక జీవన విధానంలో పండుగల పరమార్థం శాస్త్రీయతతో కూడి ఉంటుందని చెప్పారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాధాకృష్ణుల వేషధారణలతో చిన్నారులు

సుమేధా హైస్కూల్లో..

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలోని సుమేధా హైస్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షత వహించి ప్రసంగించారు. బియ్యం పిండితో చిన్న చిన్న పాదముద్రలు వేసి, బాల గోపాలున్ని ఆహ్వానిస్తూ, మామిడి తోరణాలతో అలంకరించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుని, గోపికల వేషధారణలతో సందడి చేశారు. చివరిగా ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

శ్రీపూజిత స్కూల్లో

ప్రజాశక్తి-గుంటూరు: స్థానిక పట్టాభిపురంలోని శ్రీపూజిత స్కూల్లో బుధవారం కృష్ణాష్ణమి వేడుకలు నిర్వహించారు. మామిడి తోరణాలు, చెరుకు గడలు, అరటి స్థంబాలతో పాఠశాల ప్రాంగణాన్ని అలంకరించారు. చిన్నారులు కృష్ణుడు, రాధ వేషధారణలతో అలరించారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కంచర్ల పద్మావతి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

జిజిహెచ్‌లో మెరుగైన సౌకర్యాలు

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

కార్పొరేట్ ఆసుపత్రిని తలదన్నేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చి దిద్దుతున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. ఆసుపత్రిలో బుధవారం ఐసి యు వార్డులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఐ సియు వార్డుల్లో నెలకొన్న పలు సమస్యలను అక్కడి సిబ్బంది తన దృష్టికి తీసుకుని వచ్చారని ఆయన చెప్పారు. వైద్యుల పర్యవేక్షణలో నిత్యం రోగులకు వైద్య సేవలు అందించడానికి వీలుగా 50 వెంటిలేటర్లను అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం ఐసియులలో 35 పడకల తో వెంటిలేటర్ లను అందుబాటులో ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆసుపత్రి లో వెంటిలేటర్స్ ఎక్కువగా ఉన్నా అవి ఎక్కడక్కడ ఉన్నాయో సిబ్బందికి అర్థం కావడం లేదన్నారు. దానివల్ల అత్యవసర చికిత్స కోసం వచ్చే వారికీ వెంటిలేటర్‌లను అందించడం కష్టంగా మారిందని ఆయన చెప్పారు. వేర్వేరు వార్డుల్లో ఉండటం వల్ల వెంటిలేటర్ ల సమస్య గా మారిందని ఆయన తెలిపారు. సర్జికల్, మెడిసిన్ విభాగలకు వెంటిలేటర్ అందు బాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. 24 గంటలు రోగులకు సేవ చేసే సిబ్బందిని నియమిస్తామని ఆయన తెలిపారు. అత్యవసర విభాగలకు ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం 9 మంది సీనియర్ రెసిడెంట్‌లను నియమించిదని ఆయన చెప్పారు. ఎస్ఆర్, పి జి లు అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణ చేసే విధంగా చేస్తామని ఆయన చెప్పారు. ఆసుపత్రిలో పిజిల పాత్ర ఎంతో కీలకమని ఆయన చెప్పారు. ప్రాణప్రాయ స్థితిలో ఉన్న రోగులకు పిజి లు ఊపిరి పోస్తున్నారని ఆయన కొనియాడారు. సూపరింటెండెంట్ వెంట సివిల్ సర్జన్ ఆర్ యం ఒ డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ వై రమేష్, నర్సింగ్ సూపరింటెండెంట్ పి పద్మ, రాజ్యలక్ష్మి ఉన్నారు.

రూ.8.5 లక్షల వార్షిక వేతనంతో యూనివర్సల్ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి- మేడికొండూరు

మేడికొండూరు మండల పరిధిలోని డోకిపర్రు సమీపంలో ఉన్న యూనివర్సల్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం క్యాంపస్ ఇంటర్వ్యూ నిర్వహించారు. కాన్సియంట్ గ్లోబల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ హెచ్ఆర్ అనూష ఆధ్వర్యంలో మూడు దశలలో ఎంపికలు నిర్వహించారు. మొదటి దశలో రాత పరీక్ష, వాటిలో ఉత్తీర్ణులైన వారికి రెండో దశలో గ్రూప్ డిస్కషన్, వాటిలో ఉత్తీర్ణులైన వారికి మూడో దశలో టెక్నికల్ అండ్ హెచ్ఆర్ పరీక్ష నిర్వహించారు. ఈ ఎంపికలలో ఇద్దరు విద్యార్థులు శోభిల వెంకట సాయి సుధా కిరణ్, షేక్ యాసిన్ ఆర్ఫత్ 8.5 లక్షల వార్షిక వేతన ప్యాకేజీతో ఉత్తీర్ణత సాధించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ ఫాతిమా మర్రెడ్డి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతు కళాశాలలో నిర్వహించిన టెక్నికల్ ట్రైనింగ్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడిందన్నారు. హెచ్ఆర్ అనూష మాట్లాడుతు విద్యార్థులు తమకు వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని మెరుగైన స్ఫూర్తితో ఉద్యోగం సాధించాలన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ తదితరులు

డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్స్‌కు అరుదైన రికార్డు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

నరసరావుపేట డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ కు జాతీయ నాణ్యత ప్రమాణాల (ఐక్యూఎంఎస్) వారి సర్వేలో రోగులకు నాణ్యమైన వైద్యం అందించినందుకు గాను ఐ.ఎస్.ఓ 9001: 2015 గుర్తింపు ధ్రువీకరణ లభించిందని డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాస రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ హాస్పిటల్‌లో మెరుగైన వైద్య సేవలు అందించడం, హాస్పిటల్ మరియు ప్రాంగణం శుభ్రంగా ఉంచడం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని ప్రతిష్టాత్మకమైన అవార్డుకు కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. ఈ అవార్డు రావడం పట్ల తమ బాధ్యత పెరిగిందని తమ హాస్పిటల్ వైద్య మరియు ఇతర సిబ్బంది సహకారంతో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. అన్ని విభాగాలలో ఆరోగ్య శ్రీ వైద్య సేవలు అనుభవం కలిగిన వైద్య బృందంచే వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. హాస్పిటల్ వైద్యులను మరియు సిబ్బందిని డాక్టర్ లోకిరెడ్డి అభినందించారు. పల్నాడు జిల్లా మరియు పశ్చిమ ప్రాంత ప్రకాశం జిల్లా ప్రజలు అంజిరెడ్డి హాస్పిటల్స్ వైద్య సేవలు వినియోగించుకోవాలని కోరారు.

ధ్రువీకరణ పత్రం చూపుతున్న డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాస రెడ్డి, ఎపి సత్యనారాయణ

విఐటి వర్సిటీ బాస్కెట్‌బాల్ జట్టుకు బంగారు పతకం

ప్రజాశక్తి - తుళ్లూరు

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని గత నెల 29న నిర్వహించిన ఇంటర్ యూనివర్సిటీ ఇన్విటేషనల్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో రాజధాని అమరావతి లోని విఐటి విశ్వవిద్యాలయ పురుషుల బాస్కెట్‌బాల్ జట్టు విజేతగా నిలిచింది. బంగారు పతకం సాధించింది. విజ్ఞాన్ యూనివర్సిటీ నిర్వహించిన ఇంటర్ యూనివర్సిటీ ఇన్విటేషనల్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో విఐటి విశ్వవిద్యాలయ పురుషుల బాస్కెట్‌బాల్ జట్టు కెఎల్ యూనివర్శిటీ, ఎస్ఆర్ఎం యూనివర్శిటీ, ఎంబీ యూనివర్శిటీ, విజ్ఞాన్ యూనివర్శిటీ, విజ్ఞాన్ లారాలను ఓడించి 11 మంది క్రీడాకారుల జట్టు బంగారు పతకాలు, సర్టిఫికెట్‌లతో ఛాంపియన్‌షిప్ ట్రోఫీతో పాటు రూ 10 వేలు నగదు బహుమతి గెలుచుకుంది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్వి కోటారెడ్డి, డాక్టర్ ఖాదీర్ పాషా, డాక్టర్ ఎన్ రామచంద్ర రావు జి దయానంద్ తదితరులు విద్యార్థులను అభినందించారు.